

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 23 | జూలై | 2025 | పేజీలు : 14






# రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు

దరఖాస్తుల తిరస్కారానికి సరైన కారణాలు చూపాలి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేద వాడికి ఏ సమస్య రాకూడదు

భూ భారతి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదే

జిల్లా ల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను పూర్తి చేయాలి

వారంలో ఒక్క రోజు అధికారులందరు హాస్టళ్లలో బస చేయాలి

నేటికి 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేసిన సందర్భంగా... నేడు బస్సు డిపోలో, బస్ స్టేషన్‌లో వేడుకలు నిర్వహించాలి

రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూలై 22, మేజర్ న్యూస్....**

తెలంగాణ ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూపుదిద్దుకున్న భూ భారతి చట్టం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకుఅత్యంత ప్రాధాన్యత ఇచ్చి పక డ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా కలెకర్లదేనని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలలో చీఫ్ సెక్రటరీ కార్యాలయం నుండి మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ , అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణ రావుతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉమ్మడి జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ, వరంగల్, జనగామ, ములుగు , మహ బూబాబాద్ జిల్లా కలెక్టర్లు స్నేహ శబరిష్, డాక్టర్ సత్య శారద , రిజ్వాన్ బాషా షేక్, రాహుల్ శర్మ, దివాకర టిఎస్, అద్వైత్ కుమార్ లు సింగ్ పాల్గొన్నారు. ఈ మిగతా 2లో..

# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటికల సాకారం

అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

2 లో





# గ్రంథాలయాలు సరస్వతి నిలయాలు

నిరుద్యోగ యువత అన్ని రకాల పుస్తకాలు చదివి ఉద్యోగ అవకాశాలు పొందాలి

ములుగు జిల్లాలో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క

7 లో

# సమన్వయం తో పనిచేసి రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌ను విజయవంతం చేద్దాం

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై,22 మేజర్ న్యూస్ సూర్య: అధికారులందరు సమన్వయంతో పనిచేసి రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌ను విజయవంతం చేద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మామూనూర్ పిటిసి వేదికగా త్వరలో జగరబోయే రెండవ రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణపై డ్యూటీ మీట్ పరిశీలన బృందంతో మిగతా 2లో..



# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటికల సాకారం

హనుమకొండ, జూలై 22, మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటికల సహకారం అవుతుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం మంత్రి కొండా సురేఖ హనుమకొండ రాంనగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను స్వీకరించారు. ప్రజల సమస్యలను సావధానంగా వింటూ మంత్రి కొండా సురేఖ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఏ సమస్యలున్నా ప్రజలు తనను సంప్రదించ వచ్చని ప్రజలకు స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం దిశగా అధికారుల నుంచి సరైన స్పందన లేని పక్షంలో తనకు తెలియజేయాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూనే మరోవైపు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగారని అన్ని అర్హతలు ఉన్న నాటి ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. దేశంలో ఏ రాష్ట్రంలో రాని ఆలోచన విధానం ఈరోజు సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి ఇంటికి సన్న బియ్యం సరఫరాఅవుతుందని తెలిపారు. ప్రభుత్వంపై ఉన్న భారాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయం చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. పదేళ్లలో ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వని అసమర్థులు నేడు ప్రజా ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులను అర్హులకు అందజేస్తుంటే జీర్ణించుకోలేక విమర్శిస్తున్నారని మంత్రి సురేఖ తెలిపారు.

# రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు

మొదటి పేజీ తరువాయి..

సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భూ సమస్యల పరి ష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుక వచ్చిన అద్భుతమైన భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసినప్పుడే దాని ఫలితాలు సామా న్యులకు అందుతాయని అన్నారు. రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని సస్పెండ్ చేయడానికైనా వెనుకాడబో మన్నారు. క్షేత్ర స్థాయిలో కొంత మంది అధికారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారనే సమాచారం ఉందని ఇది పునారావృతం కాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు. ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలన జరిపి ఆగస్టు 15 వ తేదిలోగా వీలై నన్ని సమస్యలను పరిష్కరించాలన్నారు. దరఖాస్తుల సంఖ్య ను తగ్గించు కోవడానికి ఇష్టం వచ్చిన రీతిలో తిరస్కరించకూడదని తిరస్కారానికి గల కారణాలను లిఖిత పూర్వకంగా దరఖాస్తు దారులకు తెలుపాలన్నారు. పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ధరలు, చెల్లింపులు, ఇసుక, సిమెంట్, స్టీల్ విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా కలెక్టర్లు నిత్యం పర్యవేక్షించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్ల లో నిర్వాహణపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక రోజు అధికారులందరూ హాస్టళ్లో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. అన్ని జిల్లాలో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా నేటికి 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా బస్ స్టేషన్ లో, బస్ డిపో లో వేడుకలు నిర్వహించాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్ర స్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని అధికారులను ఆదేశించారు. కాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్లు , అధికారులు పాల్గొన్నారు.





# సమన్వయం తో పనిచేసి రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌ను విజయవంతం చేద్దాం

మొదటి పేజీ తరువాయి..

సభ్యులు, కమిషనరేట్ కు చెందిన పోలీస్ అధికారులతో వరంగల్ పోలీస్ కమిషనర్ మామూనూర్ పిటిసిలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ముందుగా డ్యూటీ మీట్ పరిశీలకులు, పోలీస్ అధికారులతో కలసి పోటీలు నిర్వహిస్తున్న పిటిసిలో విభాగాల వారిగా పోటీలు నిర్వహించే ప్రదేశాలు ఆలాగే పోటీలకు రాష్ట్రం నలుమూలల నుండి పోలీస్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో రానున్నడంతో వీరికి అవసరమైన మౌలిక సదుపాయల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో ప్రధానంగా పోటీలకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ అతిధ్యం ఇస్తుండడంతో పోటీల నిర్వహణకై డిసిపిలు, ఎసిపి స్థాయి అధికారులతో ప్రత్యేక కమిటీలను నియమించడంతో పాటు, వారు నిర్వర్తించాల్సిన కార్యకలపాలపై సంబంధిత కమిటీ ఇంచార్జ్ అధికారుల పాత్రపై పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా





పోటీలు సజావుగా నిర్వహించేందుకు గాను చేయాల్సిన ఏర్పాట్లపై న్యాయనిర్ణేతలు, పరిశీలన నిపుణులు పోలీస్ కమిషనర్కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెండవ అతి పెద్ద నగరమైన వరంగల్ నగరంలో రెండవ డ్యూటీ మీట్ నిర్వహిస్తుండడంతో ఆనందంగా ఉందని తెలిపారు. పోటీల నిర్వహణకు నియమించిన కమిటీ సభ్యులు వారికి అప్పగించిన విధులను విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. పోటీలకు సంబంధించి ఎలాంటి అనుమానాలు ఉన్న తన దృష్టికి తీసుక రావాలని సూచించారు. పోటీలకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అధికారులు ముందస్తూ ప్రణాళికతో పనిచేయాల్సి ఉంటుందని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, షేక్ సలీమా, రాజ మహేంద్రనాయక్, పిటిసి ప్రిన్సిపాల్ పూజ,సి.ఐ.డి ఎస్.పి రాంరెడ్డి, కమాండెంట్ రామకృష్ణ, అదనపు డిసిపిలు రవి, సురేష్కుమార్, శ్రీనివాస్, ప్రభాకర్ రావుతో పాటు, వరంగల్ పోలీస్ కమిషనరేట్, సిఐడి, రాష్ట్ర సెక్యూరిటీ విభాగంకు చెందిన ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్ స్టేషన్లలో మహాలక్ష్మి సంబరాలు నిర్వాహణకు పటిష్ట ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, జూలై 22, మేజర్ న్యూస్ సూర్య: మహాలక్ష్మి పథకంలో భాగంగా నేడు బుధవారం వరంగల్ జిల్లాలోని టీజీ ఆర్టీసీ బస్ స్టేషన్లలో సంబరాలు ఘనంగా నిర్వహించుటకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి సమర్థవంతంగా నిర్మించుటకు కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సాధికారతంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 2023 డిసెంబర్ 9వ తేదీ నుండి జిల్లాలో ఆర్టీసీలో మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం విజయవంతంగా అమలవుతుందన్నారు. బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు వరంగల్ ఆర్టీసీ బస్ స్టేషన్ లో నిర్వహించే సంబరాలకు రాష్ట్ర అటవీ ,పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి , జిల్లాలోని ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా నర్సంపేట ఆర్టీసీ బస్ స్టేషన్లో సంబరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు మహాలక్ష్మితో మహిళా సాధికారతపై ఎస్ ఎన్ ఎం క్లబ్ లో వ్యాసరచన పోటీలు, స్వయం సహాయక మహిళలచే రంగోలి కాంపిటీషన్ నిర్వహించి గెలుపొందిన వారికి జ్ఞాపికలు అందజేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డి ఆర్ డి ఓ కౌసల్యా దేవి, వరంగల్ వన్ డిపో మేనేజర్ అర్పిత సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు పెంచేందుకు చర్యలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్, జూలై 22, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం కలెక్టరేట్లో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత మూడు సంవత్సరాల్లో 4668 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు ద్వారా 1472 మంది రైతులు లబ్ది పొందరని, 2024-25 సంవత్సరంలో 780 ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ జరిగిందని, నిర్దేశిత లక్ష్యం మేరకు వెయ్యి ఎకరాలకు సాగు పెంచాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగు పురోగతిపై వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి కనబర్చే రైతుల నుంచి త్వరితగతిన మొక్కలకు, డ్రిప్కు డీడీలు కట్టించాలని అన్నారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన రైతుకు సబ్సిడీ అందేలా చూడాలని, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. యూరియా పంపిణీ ప్రణాళిక బద్ధంగా జరగాలని, కొరత సంబంధించి ఎక్కడైనా చిన్న సమస్య వచ్చిన వెంటనే సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డీహెచ్ఎస్ఓ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డిసి ఓ నీరజ, డిఆర్డీఓ కౌసల్యాదేవి, వ్యవసాయ, ఉద్యనవనాల శాఖల మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ పథకంను

# యువత సద్వినియోగం చేసుకోవాలి

### తెలంగాణ గేట్వే ఆఫ్ శిక్షణ ఉపాధి, ద్వారా ఉపాధి అవకాశలు పొందాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 22,మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో (డిఐపిసి) జిల్లా పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ, సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ టీ - ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలోనీ షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) (24) మందికి రూపాయలు 82. 40 లక్షలు, షెడ్యూల్ క్యాస్ట్ (ఎస్సి) 02 మందికి రూపాయలు 7.28 లక్షలు, మొత్తం 89.67- లక్షల రూపాయల నిధుల కేటాయింపు కోసం కమిటీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం (26) మంది ఎస్సి,ఎస్టీ, లబ్ధిదారులకు సబ్సిడి రాయితీ మంజూరు





చేయడం జరిగిందన్నారు.తెలంగాణ ఐ పాస్ ద్వారా (12) యూనిట్లుకి, 24.29. కోట్ల పెట్టుబడితో అనుమతులు పొందాయి, రైస్ మిల్స్ కేసముద్రం, గూడూరు, నెల్లికుదురు, మహబూబాబాద్ మరిపెడ, తొర్రూరు మండలాల్లో స్థాపించుటకు ప్రతిపాదనలు వచ్చాయన్నారు.పరిశ్రమల శాఖ ద్వారా రాష్ట్రంలోని యువతకు ప్రైవేట్ ఇండస్ట్రీస్లలో ఉపాధి కల్పించుటకు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ను ప్రారంభించడం జరిగిందని, ఈ పథకం అమలు కోసం జిల్లా స్థాయి కమిటీని నియమించడం జరిగిందన్నారు.ఈ కమిటీ ద్వారా డిట్ ఆన్లైన్ ప్లాట్ఫారం గురించి యువతలో అవగాహన కల్పించి, ఉద్యోగ అవకాశాల కోసం పోర్టల్ లో నమోదు చేయించాలని, యువత ఈ పథకం ద్వారా ఉపాధి అవకాశాలు పొంది ఆర్థిక అభివృద్ధి పొందాలని ఆయన సూచించారు.తెలంగాణ గేట్ వే ఆఫ్ అడాప్ట్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ పథకంలో నూతనంగా ప్రవేశ పెట్టడం జరిగిందని అందుకు కావలసిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత సిబ్బందిని ఆయన ఆదేశించారు.అనంతరం ఆయన డిట్ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ పథకం పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ఎస్ శ్రీమన్నారాయణ రెడ్డి ట్రైబల్ వెల్ఫేర్, దేశీరామ్, ఎస్సి,ఈడి శ్రీనివాస్ రావు , లీడ్ బ్యాంకు మేనేజర్ ,ఎంప్లాయిమెంట్ అధికారి రజిత, పట్టణ ప్రణాళిక అధికారి సాయిరాం, ఫ్యాక్టరీస్ వెంకటరమణ, ఐటిఐ ప్రిన్సిపల్, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఐసిసిసి కేంద్రం నుండి వాహనాలను నియంత్రించేలా చర్యలు

### నగర మేయర్ గుండు సుధారాణి

### కమిషనర్ తో కలిసి ఐసిసిసి కేంద్ర సందర్శన

వరంగల్ టౌన్, జూలై 22, మేజర్ న్యూస్ సూర్య: ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐ సి సి సి) నుండి వాహనాలను నియంత్రించేలా చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.మంగళ వారం బల్దియా ప్రధాన కార్యాలయం లో గల ఐసిసిసి కేంద్రాన్ని కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి సందర్శించి సిసి కెమెరాల పని తీరును అధికారులు సిబ్బందిని అడిగి తెలుసుకొని సమర్ధవంతం చేపట్టుటకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ బల్దియా కు చెందిన జేసిబి లు డోజర్లు, చెత్త తరలింపు ట్రాక్టర్ల కదలికలను ఐసిసిసి కేంద్రం నుండే మానిటరింగ్ చేసేలా ఉండాలని, ఆ రోజు పని చేయని వాహనాల సమాచారం అందేలా ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. ఇండోర్ తరహా లో మానిటరింగ్ వ్యవస్థ కొనసాగాలని, చెత్త తరలింపు వాహన సమాచారం ఎప్పటికప్పుడు సానిటరీ ఇన్స్పెక్టర్ లు జవాన్ లకు చేరే విధంగా చూడాలన్నారు. స్వచ్ఛ ఆటో లకు బయో ఫెన్సింగ్ లాగింగ్ ఉండాలని ఇందుకోసం శానిటేషన్ ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ విభాగాలు సమన్వయం తో యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని పేర్కొన్నారు. వాహనాలకు సంబంధించిన ట్రాకింగ్ సమాచారాన్ని వెంటనే అప్ డేట్ చేయాలని, గ్రీవెన్స్, కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబర్ కు వచ్చే ఫిర్యాదులు ఐసిసిసి కు చేరేలా మాడ్యూల్





ఏర్పాటు, ప్రతి సెన్సార్ కు ట్రాకింగ్ ఏర్పాటు ఉండేలా చూడాలన్నారు. వాహన నియంత్రణ ను బయో మెట్రిక్ కు అనుసంధానం, సంబంధిత సమాచారం అందుబాటులో ఉండాలని, డి ఆర్ సి సి కేంద్రాలు పార్కుల లో ఏర్పాటు చేసిన కెమెరాలు పనిచేస్తున్నాయా, లేవా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫిల్టర్ బెడ్ లతో పాటు నగర వ్యాప్తం గా ఉన్న 125 వాటర్ ట్యాంక్ లలో సి సి కెమెరాలు ఏర్పాటు చేసి ఐ సి సి సి కి అనుసంధానం చేయాలని ఆదేశించారు. జీఐఎస్ ను అప్ డేట్ చేయాలని, ఐసిసిసి కి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని మాన్యువల్ గా అందుబాటు లో ఉండాలని తెలిపారు. బల్దియా బాల సముద్రం లో నిర్వహిస్తున్న వెహికల్ షెడ్డు తో పాటు ట్రాన్స్ఫర్ స్టేషన్ ప్రాంతాల్లో సి సి కెమెరా లు ఏర్పాటు చేయాలని, సి సి కెమెరా ల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రక్రియ కు సంబంధించి వాహనాలు నిర్దేశిత మార్గంలోనే ప్రయాణిస్తున్నాయా లేదో పరిశీలించాలని, గమ్యం మారితే సరియైన విధం గా గైడ్ చేయాలని మేయర్ తెలిపారు. గ్రేటర్ వరంగల్ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఐదు డిజిటల్ డిస్ప్లే బోర్డ్ లలో రోజువారీ వాతావరణ సమాచారం, ఏదైనా సమస్యల వల్ల నీటి సరఫరా అంతరాయం జరిగే ప్రాంత వివరాలు ప్రదర్శించాలని ఆదేశించారు. కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ ,సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ,డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఈ ఈ లు రవికుమార్, మాధవి లత ,డి ఈ లు రాజ్ కుమార్ ,రాగి శ్రీకాంత్, ఐ టి మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీని వీడి కాం॥గ్రెస్ పార్టీలో చేరిన నాయకులు

## కాం॥గ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర మంత్రి సీతక్క



తాడ్వాయి జూలై 22మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రములో విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం అనంతరం బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు గండికోట నారాయణ,యువజన నాయకులు జంగా వెంకటేష్ రెడ్డి, బీసీ సెల్ నాయకులు ఆలకుంట కృష్ణ, సీనియర్ నాయకులు జంగా సంతోష్ రెడ్డి,వినోదం, నాగ చారి, రమేష్ చేరారు.వారికీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు, గౌరవ మండల అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి ,సహకార సంఘం ఛైర్మన్ పులి సంపత్ గౌడ్ ,మాజీ ఎంపీటీసీ బత్తిని రాజు గౌడ్ ,ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర మంత్రి సీతక్క ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,జిల్లా మార్కెట్ కమిటీ ఛైర్మన్ రేగ కళ్యాణి, ట్రస్ట్ బోర్డ్స్ ఛైర్మన్ లచ్చుపటేల్, మాజీ సర్పంచ్ సునీల్ దొర,మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ పాక సాంబయ్య,మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చేర్ప రవీందర్,మేడారం యూత్ అధ్యక్షులు సిద్ధబోయిన రానా రమేష్ ,కొక్కెర పూర్ణ చందర్,మండల నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదిన్నరలో కొండంత చేశాం గోరంత కూడా చెప్పుకోలేక పోతున్నాం

### సాధించిన ప్రగతికి విస్తృత ప్రచారం కల్పించాలి

### అప్పుడు, ఇప్పుడు ఆ పార్టీది గ్లోబల్ ప్రచారమే

### జిల్లా పౌరసంబంధాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 22,మేజర్ న్యూస్ (సూర్య): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఏడాదిన్నర కాలంలో ఎన్నోసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నప్పటికీ చేసిన మంచి పనులను సవివరంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతు న్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిప్రాయపడ్డారు. నేడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీ పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో చెయ్యనివాటిని చేసినట్లుగా గ్లోబల్ ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టిందని, ప్రతిపక్షంలో కూడా అదే ఒరవడిని కొనసాగిస్తూ ప్రజల కళ్లకు గంతలు కడుతోందని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసినదాన్ని కూడా పూర్తిగా చెప్పుకోలేక పోతున్నామన్నారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఐ పిఆర్ స్పెషల్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ప్రజాసంబంధాల అధికారి జి. మల్సూర్తో కలిసి మంగళవారం జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం ఏడాదిన్నరలో ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎంతోచేసినప్పటికీ ఆశించిన రీతిలో ప్రజలకు వివరించ లేకపోతున్నామని అన్నారు. ఇచ్చిన హామీలనే గాక ఇతర అంశాలలో ప్రజోపయోగ పనులు చేపట్టామని , 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసి దేశంలోనే ఇంత భారీ నియామకాలు చేపట్టిన రాష్ట్రంగా తెలంగాణను అగ్రపథంలో నిలిపామన్నారు. ఇవేగాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేదలకు సన్నబియ్యం, మహిళలకు రూ. 500లకే గ్యాస్ సిలిండర్, రైతుభరోసా పెంపు, రుణమాఫీ, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, డైట్ ఛార్జీలు 40 శాతం పెంపు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్కార్డుల పంపిణీ ఇలా రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ఎంతో చేశామన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలలో చేయలేనిది ఏడాదిన్నరలో చేసి చూపించామన్నారు. పది సంవత్సరాలలో పేదలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఆలోచన కూడా చేయలేదు. ఉన్న రేషన్ కార్డులలో పేర్లు కూడా నమోదు చేయలేదు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డుల్లో పేరునమోదు కోసం ఎదురు చూస్తున్న 15 లక్షల మంది పేదల పేర్లను రేషన్ కార్డులలో నమోదు చేశాం. కొత్తగా 7 లక్షల రేషన్ కార్డులిచ్చాం. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం. ఆర్ధికంగా ఎంతో ఇబ్బంది ఉన్నాకూడా పేదల సంక్షేమం విషయంలో ఈ ప్రభుత్వం రాజీ పడడం లేదన్నారు. ఈ ప్రభుత్వం తీసుకున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లాస్థాయిలో పౌరసంబంధాల శాఖ అధికారులదేనని ఈ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జాయింట్ డైరెక్టర్ జగన్, డిప్యూటీ డైరెక్టర్ మధు పాల్గొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐ.డి.ఓ.సి లోని పౌరసంబంధాల శాఖ కార్యాలయం నుండి జిల్లా పౌర సంబంధా ల అధికారి పి.రాజేంద్రప్రసాద్, సిబ్బంది కె.రాముతో కలిసి పాల్గొన్నారు.






# సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలి: రాష్ట్ర మంత్రులు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 22,మేజర్ న్యూస్ (సూర్య):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, పొన్నం ప్రభాకర్,కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియోకాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో సంబధిత అధికారులతో కలిసి, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని మంత్రులు స్పష్టం చేశారు.సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం సరఫరా ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణం సాంఘిక,బిసి, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పుటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్లను ఏర్పాటు చేయాలని సూచించారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా రేపటికి 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు.

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రగతి సాధించాలి

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని,



ఇసుక రవాణాలో లబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్దిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు.వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సో ముఖ్యకార్యదర్శులు నదీమ్, ఎన్, శ్రీధర్, దానకిషోర్, నవీన్మిట్టల్, యోగితారాణా, క్రిస్టినా చొంగ్తూ, కార్యదర్శులు లోకేశ్కుమార్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, విపి గౌతమ్, పిసిసిఎఫ్ సువర్ణ, ఇ.శ్రీధర్, సృజన, ఇతర అధికారులు పాల్గొన్నారు.జిల్లా నుండి జెడ్పి సీఈవో పురుషోత్తం, మహబూబాబాద్ ఆర్డీవో కృష్ణవేణి,డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఈవో రవీందర్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, ఎక్సైజ్ సూపరిండెంట్ కిరణ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, జిల్లా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్, ఇన్చార్జి వెల్ఫేర్ అధికారిని శిరీష, మైనారిటీ వెల్ఫేర్ అధికారి

# యూరియా సరిపడా ఉంది

## రైతులు ఆందోళన చెంద వద్దు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నల్లబెల్లి, జూలై 22, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో సాగుచేస్తున్న పంటలకు సరిపోను యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. మంగళవారం నల్లబెల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘ సొసైటీని కలెక్టర్ సత్య శారద తనిఖీ చేసి యూరియా నిల్వలు, అమ్మకాలు,



ధరలు, ఇతర ఎరువుల నిల్వలను పరిశీలించారు. నల్లబెల్లి మండలంలో రైతులు యూరియా కొరకు ఇబ్బందులు పడుతున్నారని పత్రికల్లో వచ్చిన కథనాల మేరకు కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా లక్ష 71 వేల 595 ఎకరాల్లో రైతులు పత్తి, మొక్కజొన్న ఇతర పంటలు వేశారని తెలిపారు. ఎకరానికి ఒక బస్తా యూరియా వేయాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా రైతులకు కావాల్సిన యూరియాను అందుబాటులో ఉంచామన్నారు. రైతులు ముందస్తుగా యూరియా ను కొనుగోలు చేసి పంటపొలాళ్లలో నిల్వ చేసుకుంటున్నారని, దానికోసం అందరు రైతులు ఒకేసారి రావడంతో కొంత ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. జిల్లా రైతులకు సరిపడా యూరియా ఆయా కేంద్రాలకు విడుతల వారీగా అందజేస్తున్నామని తెలిపారు. ప్రతీ నెల రైతులకు



అవసరమున్న యూరియా హకా, మార్క్ ఫేడ్ ద్వారా అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్ డీలర్ల వద్ద సైతం యూరియా ఉందని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాకు 16 వేల 865 మెట్రిక్ టన్నులు యూరియా రాగా, 11వేల 171 మెట్రిక్ టన్నులు రైతులకు అందించామని పేర్కొన్నారు. అవసరాన్ని బట్టి యూరియా తెప్పిస్తామని అన్నారు. యూరియా ను బ్లాక్ చేసిన , అధిక ధరలకు అమ్మిన చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.కలెక్టర్ వెంట డిఎఓ అనురాధ, డిసి ఓ నీరజ, ఆర్డీఓ ఉమారాణి ఏ వో రజిత తదితరులు పాల్గొన్నారు.





## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం

తాడ్వాయి జూలై 22మేజర్ న్యూస్ సూర్య : స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలిపేలక్ష్యంగా పనిచేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మన్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల వర్క్ షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా హజారై ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్షంగా బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త పని చేయాలని అలాగే రాబోయే ఎన్నికల్లో ప్రతి స్థానంలో అభ్యర్థులను నిలబెట్టి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ గెలుపు కోసం కృషిచేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి పళ్ళ బుచ్చయ్య, స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ రాజునాయక్, రాష్ట్ర యస్ టి మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గుగులోత్ స్వరూప, జిల్లా ప్రధాన కార్యదర్శి భర్తపురం నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు జినుకుల కృష్ణాకర్రావు,మల్లెల రాంబాబు,జిల్లా కార్యదర్శి మెడిశెట్టి ఓంబ్రా,జిల్లా కౌన్సిల్ మెంబర్ డ్యాగాలా సాలెందర్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా హన్మాంతరెడ్డి, జిల్లా యస్ టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దబోయిన సురేందర్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మాదరి శ్రీకాంత్ ,మండల ప్రధాన కార్యదర్శి కుమార్ మండల ఉపాధ్యక్షులు ఆళ్ల నవీన్,మోరే నగేష్ , కోశాధికారి అలకుంట చిన్న కార్యదర్శిలు గుమ్మడి వెంకట్, రాదారపు కిరణ్, బూత్ అధ్యక్షులు రఘుబాబు,సుమన్, రవికిరణ్ మనోజ్,సుధాకర్ మండల పార్టీ సీనియర్ నాయకులు సిద్దబోయిన పాపారావు,సేనాపతి,జీడీ ప్రశాంత్ వార్డెల్లి వెంకన్న,నారాయణ, నరేష్,రాము,తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో జిల్లా అధికార యంత్రాంగమే కీలకం

## వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రులు,

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

ములుగు, సూర్యప్రతినిధి జూలై 22 (మేజర్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ములుగు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని మంత్రులు స్పష్టం చేశారు.

### సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం సరఫరా...

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ సంక్షేమ




హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పుటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు.

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రగతి సాధించాలి...

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. రెండు రోజులకు ఒకసారి మండలాల వారీగా ఈ అంశంపై సమీక్షిస్తానని తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాల అన్ని హాస్టళ్లను తప్పక సందర్శించాలని ఆదేశించారు. అక్కడ భోజనం, వసతులు, పారిశుద్ధ్యం, హెల్త్ చెకప్ వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. కచ్చితంగా నెలకు ఒకసారి ప్రతి హాస్టల్లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మున్సిపల్, అన్ని శాఖల అధికారులు వన మహోత్సవం కార్యక్రమం పై దృష్టి పెట్టాలని, క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్ , డిఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, విద్య శాఖ అధికారి చంద్ర కళ, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





మాదకద్రవ్యాలు సైబర్ నేరాలపై

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

### తొర్రూర్ ఎస్ఐ జి ఉపేందర్ షీ టీం ఎస్ఐ సునంద



తొర్రూర్ జూలై 22 మేజర్ న్యూస్ (సూర్య) : జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల తొర్రూర్ లో జాగృతి పోలీస్ కళాబృందం, భరోసా సెంటర్, షీ టీమ్స్ స్థానిక పోలీస్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు హ్యూమన్ ట్రోఫీకింగ్, గంజాయి లాంటి మత్తు పదార్థాల వినియోగం, సైబర్ క్రైమ్స్,భరోసా తదితరుములపై పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు జై లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో స్థానిక ఎస్సై జి ఉపేందర్ మహబూబాబాద్ జిల్లా షీ టీమ్స్ ఎస్సై సునంద , ఎస్సై ఆనందం, సుప్రజ, పార్వతి, జోష్ణ, అలాగే జాగృతి పోలీస్ కళాబృందం సభ్యులు వి సతీష్ కుమార్, ఎం తిరుపతి, పృధ్వీరాజ్, మాట్లాడుతూ విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని సైబర్ క్రైమ్ కు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అపరిచితులతో జాగ్రత్తగా మెలగాలని, విద్యార్థులు గుడు టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలుసుకోవాలని, టీ సేఫ్ ఆప్ గురించి తెలుసుకోవాలని, తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం వీరస్వామి, స్టాఫ్ సెక్రటరీ బ్రహ్మానందరెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలి ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత డిపిఆర్ఓ లదే

### రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 22 మేజర్ న్యూస్: ఏడాదిన్నర కాలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేశామని క్షేత్రస్థాయిలో ఆశించిన ప్రచారం రావడం లేదని, ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లా పౌర సంబంధాల అధికారులదేనని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ప్రజాసంబంధాల అధికారి జి.మల్సూర్ లతో కలిసి అన్ని జిల్లాల జిల్లా పౌర సంబంధాల అధికారు లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం కొండంత అభివృద్ధి చేసింది, కానీ గోరంత కూడా చెప్పుకోలేకపోతున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నప్పటికీ సరైన ప్రచారం రావడం లేదని, క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లలేక పోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో చెయ్యనివాటిని చేసినట్లుగా గ్లోబెల్ ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టిందని, నేడు ప్రతిపక్షంలో ఉండి కూడా ప్రజల కళ్లకు గంతలు కడుతూ గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసినదాన్ని కూడా పూర్తిగా చెప్పుకోలేకపోతున్నామని అన్నారు. క్షేత్రస్థాయిలో డిపిఆర్వోలు ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర స్థాయి అధికారులు ఆర్జేడీ జగన్, అన్ని జిల్లాల డిపిఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి కొండా సురేఖ



వరంగల్ టౌన్, జూలై 22, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబాలను నేనున్నానంటూ మంత్రి కొండా సురేఖ పరామర్శించారు. 42వ డివిజన్ లోని కొండమీది రాజన్ బాబు తల్లి ఇటీవల మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.కరీమాబాద్ లో వార్త ఫోటోగ్రాఫర్ శ్యాంసుందర్ సతీమణి ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.తూర్పు కోటలో నలివెల హనుమంతు ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను మంత్రి కొండా సురేఖ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, కొండా అభిమానులు, సోషల్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.





# సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### రాష్ట్ర, రెవెన్యూ, గృహ, నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వరంగల్, జూలై 22, మేజర్ న్యూస్ సూర్య: ఏడాదిన్నర కాలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేశామని అయినా క్షేత్రస్థాయిలో ఆశించిన ప్రచారం రావడం లేదని, ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లా పౌర సంబంధాల అధికారులదేనని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ముఖ్య ప్రజా సంబంధాల అధికారి జి.మల్సూర్ లతో కలిసి అన్ని జిల్లాల పౌర సంబంధాల అధికారు లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం కొండంత అభివృద్ధి చేసింది, కానీ గోరంత కూడా చెప్పుకోలేకపోతున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో ఎన్నో అభివృద్ధి



సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నప్పటికీ సరిగ్గా ప్రచారం రావడం లేదని, క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లలేక పోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో చెయ్యని వాటిని చేసినట్లుగా గ్లోబెల్ ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టిందని, నేడు ప్రతిపక్షంలో ఉండి కూడా ప్రజల కళ్లకు గంతలు కడుతూ గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసిన దాన్ని కూడా పూర్తిగా చెప్పుకోలేకపోతున్నామని అన్నారు. క్షేత్రస్థాయిలో డిపిఆర్వోలు ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు. మంచిగా పని చేసిన అధికారులను అభినందిస్తామని, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత సమాచార శాఖల అధికారులపై ఉందని తెలిపారు. ప్రధాన కార్యాలయ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో డిపిఆర్వో లకు ఆదేశాలు ఇస్తూ సమన్వయం చేయాలని ఆదేశించారు.వీడియో సమావేశంలో రాష్ట్ర స్థాయి అధికారులు ఆర్జేడీ జగన్, అన్ని జిల్లాల డిపిఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రంథాలయాలు సరస్వతి నిలయాలు

### నిరుద్యోగ యువత అన్ని రకాల పుస్తకాలు చదివి ఉద్యోగ అవకాశాలు పొందాలి

### ములుగు జిల్లాలో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

### రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క



ములుగు, సూర్యప్రతినిధి జూలై 22 (మేజర్ న్యూస్): నిరుద్యోగ యువతీ యువకులు జ్ఞానాన్ని పెంపొందించుకొని ఉద్యోగ అవకాశాలు పొందేందుకు గ్రంథాలయాలు ఎంతగానో దోహద పడతాయని, గ్రంథాలయాలు సరస్వతి నిలయాలని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. మంగళవారం రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, ములుగు జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, అదనపు కలెక్టర్ మహేందర్ జీ తో కలిసి జిల్లా కేంద్రంలో 25 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన జిల్లా గ్రంథాలయ భవనంను, లైబ్రరీ బిల్డింగ్ లోపల 16.50 లక్షలతో గ్రౌండ్ లెవెలింగ్, కొత్తగా నిర్మించిన టాయిలెట్ బ్లాక్, కాంపౌండ్ వాల్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కూడు, గూడు, గుడ్డ ఎంత ముఖ్యమో జ్ఞానం పెంపొందించుకోవడం అంతే ముఖ్యమని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి చేరుకొని పుస్తక పఠన చేసుకునే అలవాటు అలవర్చుకోవాలని సూచించారు. ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు పొందేందుకు విద్యాలయాలు, లైబ్రరీలు ఎంతగానో దోహదపడతాయని, జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ఆరుబయట పుస్తక పఠనం చేయడానికి 10 లక్షల రూపాయలతో పలు రకాల చెట్లను పెంచడం, సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టుట జరుగుతుందని తెలిపారు. ములుగు జిల్లాలు అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని, జిల్లా కేంద్రంలోని రోడ్లను విస్తరణ పరచడానికి చర్యలు తీసుకోవడంతో పాటు కోటి రూపాయలతో కూరగాయల మార్కెట్ ఆధునికరణ పనులను త్వరతగతిన పూర్తి చేస్తామని తెలిపారు. గ్రంథాలయాలలో పుస్తక పఠన చేసి ఉద్యోగాలు పొందిన ప్రతి ఒక్కరు ఏదైనా ఒక రూపంలో సహకరించి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చెయ్యాలని, పోటీ పరీక్షల సమయంలో మధ్యాహ్న భోజనం అందించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిరుద్యోగులు నైపుణ్యం పెంపొందించుకోవడానికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం కొనసాగుతున్నదని, ఇప్పటికే ఒక ఐటీ రంగం ములుగులో ఏర్పాటు కాగా మరో రెండు ఐటి రంగాలను ఏర్పాటు చేయడానికి నాలుగు కోట్ల రూపాయలతో భవన నిర్మాణాలను పూర్తి చేస్తామని అన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాల వివరాలు పర్యాటకులు తెలిసే విధంగా జిల్లా కేంద్రానికి సమీపంలోని గట్టమ్మ వద్ద జంక్షన్ ఏర్పాటు చేసి పొందుపరిస్తామని, ములుగును ప్రేమిస్తున్నా అనే నినాదాన్ని వెలుగులోకి తేవడం జరుగుతుందని అన్నారు. జిల్లా కేంద్రంలో నూతన హంగులతో ఏర్పాటు చేయనున్న నూతన బస్టాండ్ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని, పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న రియాజ్ మాట్లాడుతూ పుస్తక పఠన ద్వారానే ప్రతి ఒక్కరికి అన్ని విషయాలు తెలుస్తాయని, ములుగు జిల్లా అటవీ ప్రాంతం, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందడానికి మంత్రి సీతక్క తీసుకున్న చర్యలు ఎంతో గొప్పవని అన్నారు. ఎంతో చరిత్ర కలిగిన ములుగు జిల్లా నేడు ఇంత అభివృద్ధి చెందడానికి విద్యనే కారణమని అన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలో డిసిసి బ్యాంకు ములుగు బ్రాంచి నూతన ప్రాంగణ ప్రవేశంను తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు (టెస్కాబ్) చైర్మన్ మార్నేని రవీందర్రావు, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యం.అలివేలు, మున్సిపల్ కమిషనర్ సంపత్, డిసిఓ సర్దార్ సింగ్, డీసీసీబ్యాంక్ మేనేజర్ ఇంజపెల్లి తిరుపతి, తహసిల్దార్ విజయ భాస్కర్, డీసీసీబ్యాంక్ పాలక వర్గ సభ్యులు మాడుగుల రమేష్, పోలేపాక శ్రీనివాస్, కక్కిరాల హరిప్రసాద్, దొంగల రమేష్, కొండ నరేందర్, లోకల్ పాక్స్ చైర్మన్స్ బొక్క సత్తి రెడ్డి, కాసర్ల కుమార స్వామి, పన్నాల ఎల్లారెడ్డి, డీసీసీబ్యాంక్ ఆఫీసర్స్ బ్యాంక్ సీఈఓ ఎండి వజీర్ సుల్తాన్, డీజీఎంజంపాల అశోక్, నోడల్ అధికారి గంప స్రవంతి, బ్రాంచ్ సిబ్బంది అసిస్టెంట్ మేనేజర్ బాలకృష్ణ, వివిధ శాఖల అధికారులు, గ్రంథాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ ఎస్ నిఖిల్ , గ్రంథ పాలకులు బి సమ్మక్క, ప్రజా ప్రతినిధులు, యువత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### నానో యూరియా వినియోగంపై

# రైతులకు అవగాహన కల్పించాలి

### జిల్లాలో సరిపడా ఎరువుల నిల్వాలు

### ఎరువుల విక్రయాల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 22 మేజర్ న్యూస్: రైతులకు నానో యూరియా వినియోగంపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం నానో యూరియా వినియోగం, ఎరువులు సక్రమ సరఫరాపై వ్యవసాయ శాఖ ఆధ్వ ర్యంలో వ్యవసాయ, సహకార సంఘాల సీఈఓలు, ఇన్పుట్ డీలర్లు తో ఐడిఓసి కార్యాలయం లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూరైతుల భద్రత, శాస్త్రీయ పద్ధతుల్లో సాగుకు ప్రోత్సాహం కల్పించే క్రమంలో నానో యూరియా వినియోగం పై విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారులతో పాటు సహకార సంఘాల సీఈఓలను ఆదేశించారు. నానో యూరియా వాడకం వల్ల మొక్కల పెరుగుదల బాగా ఉంటుందని, కావాల్సిన పోషకాలు అందడంతో పాటు శక్తి పర్యావరణహితమైనదని తెలిపారు. రైతులు దానివల్ల వ్యయాన్ని తగ్గించుకొని అధిక దిగుబడి సాధించగలరని వివరించారు. ప్రతి మండలంలో వ్యవసాయ అధికారులు, ఉద్యాన, సహకార సంఘాల సీఈవోలు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఫీల్ డెమో, గ్రామ సభల ద్వారా నానో యూరియా ప్రయోజనాలు రైతులకు తెలియజేయాలని సూచించారు. పురాతన విధానాలను మరిచి శాస్త్రీయ పద్ధతులను అవలంబించడమే రైతులకు మేలు చేస్తుందని, అందుకే ప్రతి రైతుకు ఈ సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డీలర్లు ప్రతి రోజు ఎరువులు నిల్వాలు స్టాకు బోర్డులో వ్రాయాలని తెలిపారు.యూరియా వ్యవసాయానికి కాకుండా ఇతర పనులకు మళ్లీస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. రైతులను. ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎరువులకు ఎలాంటి కొరత లేదని సమృద్ధిగా నిల్వాలు ఉన్నాయని రైతులు అపోహపడొద్దని తెలిపారు. యూ రియాను వ్యవసాయ పనులకు కాకుండా ఇతర పనులకు వినియోగించినా, కృత్రిమ కొరత సృష్టించినా, నిల్వలలో తేడా వచ్చినా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులపై రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగినా రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 8977741771 లేదా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూము నంబర్ 7893098307 నంబరు కు కాల్ చేసి రైతులు సమాచారం ఇవ్వాలని సూచించారు. రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ శాఖల అధికారులతో జిల్లా, మండల స్థాయిలో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ టీములు నిరంతరం ఎరువులు, విత్తన దుకాణాలు తనిఖీ చేయాలని ఆదేశించారు. జిల్లాలో 371 ప్రయివేటు డీలర్ దుకాణాలు, 10 సహకార సంఘాల ఎరువుల దుకాణాలు ఉన్నాయని సహకార, వ్యవసాయ అధికారులు తనిఖీలు చేస్తూ ప్రతి రోజు స్టాకు నిల్వాలు ఈ పాస్ లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 3120 ఎకరాల్లో వరి, 90 వేలకుపైగా ఎకరాల్లో పత్తి సాగు జరిగిందని, ఆయా పంటలకు ఆగస్టు మాసం వరకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎరుల దుకాణం యజమానులు దుకాణం ముందు తప్పనిసరిగా ఎరువుల నిల్వాలపై బోర్డులను ఏర్పాటు చేయాలని ,అందరికీ తెలిసే విధంగా ఎరువుల వివరాలు ప్రదర్శించాలని, ఏరోజుకారోజు ఎరువుల స్టాక్ వివరాలను అబోర్డుపై నమోదు చేయాలని సూచించారు. ఎవరైనా ఎరువుల విషయంలో అక్రమాలకు పాటుపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఏఎస్పీ నవీన్ కుమార్, వ్యవసాయ అధికారి బాబు, సహకార అధికారి వాలియా నాయక్, మహదేవ పూర్ వ్యవసాయ శాఖ ఏడి శ్రీవ్యాల్, కోరమండల్ జీఎం సర్జన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జనగామ ఆర్టీసీ బస్ స్టేషన్ లో సంబురాలు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ సూర్య ప్రతినిధి, జూలై 22, మేజర్ న్యూస్ సూర్య: మహాలక్ష్మి పథకంలో భాగంగా జిల్లా కి సంబందించి ఇప్పటి వరకు ఆర్టీసీ లో 2.26 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం తెలిపారు. ఈ ప్రయాణం వలన 108.97 కోట్ల ఆదాయం ఆర్టీసీ కి సమాకూరిందని తెలిపారు.ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 2023 డిసెంబర్ 9వ తేదీ నుండి విజయవంతంగా అమలవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం జనగామ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో సంబరాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ములుగు, సూర్యప్రతినిధి జూలై 22 (మేజర్ న్యూస్): జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, పిడుగుపాటుకు గురికాకుండా అప్రమత్తతతో ఉండి తగు చర్యలు చేపట్టాలని, టోల్ ఫ్రీ నెంబర్ కి సలహాలు, సూచనలు, సందేహాల నివృత్తి కొరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కాల్ చేయాలనీ మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు. కారుమబ్బులు కమ్ముకుని.. భారీ శబ్దాలతో ఉరుములు.. కళ్లు మిరుమిట్లు గొలిపే మెరుపులు వస్తున్నాయంటే పిడుగులు పడతాయని గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ పిడుగుపాటుకు ఎన్నో పశువులు, ఎంతో మంది మనుషులు మరణిస్తున్నారని, ముఖ్యంగా వ్యవసాయ క్షేత్రాల్లో, చెట్లకింద ఉన్నవారే ఈ పిడుగుపాటుకు గురవుతున్నారని, అసలు ఈ పిడుగుపాటు నుంచి రక్షించుకోవడం ఎలా? ఎక్కడ ఉంటే పిడుగు మనమీద పడకుండా ఉంటుంది? పిడుగు పడకుండా ఉండాలంటే ముందుగా పిడుగు పడే అవకాశం ఉన్నప్పుడు బయట తిరగక పోవడం మంచిదని, ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు బయటకు వెళ్లక పోవడమే ఉత్తమమని తెలిపారు. ఈ సందర్భంగా పిడుగుల బారి నుంచి రక్షణ కోసం కొన్ని జాగ్రత్తలు తెలిపారు. బయట ఉండకూడదు,ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదు. లోహపు వస్తువులను చేతిలో పట్టుకోవడం మంచిది కాదు. చెట్ల కింద, విద్యుత్ స్తంభాల దగ్గర ఉండకూడదు, పిడుగులు చెట్లపై లేదా విద్యుత్ స్తంభాల దగ్గర పడే అవకాశం ఉంది, కాబట్టి వాటికి దూరంగా ఉండాలి, నీటిలో ఉండకూడదు, ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు నదుల్లో, వాగుల్లో, చెరువుల్లో స్నానం చేయడం మంచిది కాదు.భూమి మీద అరికాళ్లు పూర్తిగా పెట్టకుండా వేళ్ల మీద కూర్చోవాలి,పిడుగు పడినప్పుడు విద్యుత్ ప్రభావం తక్కువగా పడే అవకాశం ఉంటుంది. ముడుచుకుని కూర్చోవాలి, మోకాళ్లపై చేతులు, తలపెట్టి దగ్గరగా ముడుచుకుని కూర్చోవడం వల్ల పిడుగు పడినప్పుడు వెలువడే విద్యుత్ ప్రభావం తక్కువగా ఉంటుంది. ల్యాండ్ ఫోన్ మాట్లాడకూడదు. సెల్ ఫోన్ వినియోగించవచ్చు (అది కూడ ఇంట్లో ఉన్నపుడు మాత్రమే) స్విచ్ బోర్డ్ నుండి అన్ని కనెక్షన్లు తీసివేయాలి. షవర్ క్రింద స్నానం, చేతులు, గిన్నెలు కడగడం వంటివి చేయకూడదు. ఇంటి తలుపులు, కిటికీల వద్ద నిలబడకుడదు. మూసి ఉంచాలి.ఈ సందర్భంగా ఎక్కువగా ఈ పిడుగుపాటుకు వ్యవసాయ పనులు చేసే రైతులు, ఆరు బయట పనిచేసే భవన కార్మికులు, నీటి గొట్టాలు బిగించే వారు , విద్యుత్ టవర్ల వద్ద పనిచేసే వారు, వాహనదారులు, పాదచారులు పిడుగుపాటుకు ఎక్కువగా గురవుతున్నారని పైన తెలిపిన కొన్ని జాగ్రత్తలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలను కోరారు.

# ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించాలి



**సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లే బాధ్యత డిపిఆర్ఓ లదే**

**వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి పొంగులేటి**



ములుగు, సూర్య ప్రతినిధి జులై 22 (మేజర్ న్యూస్): రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని మంత్రి పొంగులేటి అన్నారు.ఏడాదిన్నర కాలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేశామని అయినా క్షేత్రస్థాయిలో ఆశించిన ప్రచారం రావడం లేదని, ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లా పౌర సంబంధాల అధికా రులదేనని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ప్రజాసంబంధాల అధికారి జి.మల్సూర్ లతో కలిసి అన్ని జిల్లాల జిల్లా పౌర సంబంధాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం కొండంత అభివృద్ధి చేసింది, కానీ గోరంత కూడా చెప్పుకో లేకపోతున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నప్పటికీ సరిగ్గా ప్రచారం రావడం లేదని, క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లలేక పోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉన్న సమయంలో చెయ్యనివాటిని చేసినట్లుగా గ్లోబెల్ ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టిందని, నేడు ప్రతిపక్షంలో ఉండి కూడా ప్రజల కళ్లకు గంతలు కడుతూ గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసినదాన్ని కూడా పూర్తిగా చెప్పుకోలేకపోతున్నామని అన్నా రు. క్షేత్రస్థాయిలో డిపిఆర్వోలు ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు. మంచిగా పని చేసిన అధికారులను అభినందిస్తామని, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత సమాచార శాఖల అధికారులపై ఉందని తెలిపారు. ప్రధాన కార్యాలయ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో డిపిఆర్వో లకు ఆదేశాలు ఇస్తూ సమన్వయం చేయాలని ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో రాష్ట్ర స్థాయి అధికారులు ఆర్జేడీ జగన్, అన్ని జిల్లాల డిపిఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బంది పెట్టొద్దు

### రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ పొంగులేటి శ్రీనివాసరెడ్డి



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 22 మేజర్ న్యూస్: రైతులను ఇబ్బం దిపెడితే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.మంగళవారం సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీఎస్ రామ కృష్ణా రావు, ఇతర కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ భారతి దరఖాస్తుల తిరస్కారానికి సరైన కారణాలు చూపాలన్నారు.ఆగస్టు 15 నాటికి అన్ని దరఖాస్తులు పరిష్కరించాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఏసమస్యా రాకూడదని స్పష్టం చేశారు. లబ్దిదారులకు దగ్గరలోని రీచ్ ల నుండి ఉచిత ఇసుక ఇవ్వాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూపుదిద్దుకున్న భూభారతి చట్టం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదేనని మంత్రి స్పష్టం చేశారు. భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అద్భుతమైన భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసినప్పుడే దాని ఫలితాలు సామాన్యులకు అందుతా యని అన్నారు. మూడు దఫాలుగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరిం చడానికి సామాన్యులను ముఖ్యంగా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని, సస్పెండ్ చేయడానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో రైతుల ను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని, సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్లకు సూచిం చారు. రెవెన్యూ సదస్సుల్లో 8.65 లక్షల దరఖాస్తులు వచ్చాయని ఇందులో ప్రధానంగా సాదాబైనామా, సర్వేనెంబర్ మిస్సింగ్, అసైన్డ్ ల్యాండ్ , అసైన్డ్ ల్యాండ్ రెగ్యులరైజేషన్, సక్సెషన్ కు సంబంధించి సుమారు 6 లక్షల దరఖాస్తులు వచ్చాయని వీటిని ఐదు విభాగాలుగా విభజించి ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలన జరిపి ఆగస్టు 15వ తేదీలోగా పరిష్కరించాలన్నారు.ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జీపీవోలకు , జె ఎన్ టి యు ఆధ్వర్యంలో లైసెన్స్ డ్ సర్వేయర్లకు పరీక్ష నిర్వహిస్తున్నామని ఇందుకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేసి పరీక్ష సజావుగా నిర్వహించాలన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పేదవానికి ఏ సమస్య రాకూడదనిపేదవాని సొంతింటి కల నిజం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మణానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఎంవిద్యార్థుల బాగోగులు ఎప్పటి కప్పుడు పరిశీలించాలని సీజనల్ వ్యాధులపై అప్రమ త్తంగా ఉండాలని అదనపు కలెక్టర్లు పరిశీలించాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో సమావేశం నిర్వహించారు..ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 25 నుండి అన్ని మండలాలలో రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని, విచారణలో పెండింగ్ ఉన్న దరఖాస్తులు క్లియర్ చేయాలని ఆదేశించారు. మహిళల ఉచిత బస్సు పథకంపై బస్ డిపోలో వేడుకలు చేయాలని అందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. భూ మాత దరఖాస్తులు విచారణలో వేగం పెంచాలని ప్రభుత్వ మార్గ దర్శకాలను పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్డిఓ బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## రెండు పతకాలు సాధించిన ఖదీర్ ను సన్మానించిన ఎస్పీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జులై22,మేజర్ న్యూస్ (సూర్య): భద్రాద్రి జోన్ పరిధిలో జరిగిన పోలీస్ డ్యూటీ మీట్ లో మహబూబాబాద్ జిల్లా కు చెందిన పది మంది పోలీసులకు 17 పతకాలు వచ్చాయి. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ వారిని ఘనంగా సన్మానించారు మరిపెడ పట్టణానికి చెందిన పీసీ ఎండి అబ్దుల్ ఖదీర్ వెల్ఫేర్ రైటర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. కంప్యూటర్ అవేర్నెస్ ప్రోగ్రాంలో గోల్డ్, బ్రాంజ్ మెడల్స్ ను ఖదీర్సాధించాడు. ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమం లో డీఎస్పీ లు శ్రీనివాస్, ప్రతాప్, తిరుపతిరావు,సిఐ చంద్రమౌళి, ఉపేందర్, సర్వయ్య, ఆర్ ఐ నాగేశ్వరరావు,సోములు అభినందించారు.

## నిరుపేద ప్రజలకు ఇండ్ల ప్లాట్ లు ఇవ్వాలి



ములుగు టౌన్, జులై 22, (మేజర్ న్యూస్) : ఇంటి స్థలం లేని నిరు పేదలకు ఇండ్ల స్థలం కేటాయించి ప్రభుత్వం ఇల్లు కట్టించి ఇవ్వాలని తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకులు బొమ్మ కంటి రమేష్ వర్మ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశా రు. ములుగు జిల్లా కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా కిరాయి ఇళ్లల్లో నివాసం ఉంటున్న నిరుపేదలకు ఇల్లు స్థలాలు లేక, కిరాయిలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పొట్ట గడవడమే కష్టంగా ఉన్న తరుణంలో పిల్లల్ని పోషించుకుంటూ ఉండడానికి ఇల్లు లేక నానా తంటాలు పడుతున్నారని అన్నారు. ములుగు జిల్లా కేంద్రానికి బ్రతుకు దెరువు కోసం వలస వచ్చి కొన్నేళ్లుగా ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్నారని, వీరిని ప్రభుత్వం, స్థానిక మంత్రి సీతక్క గుర్తించి నిరుపేద పేద ప్రజలకు కుటుంబానికి ఒక గుంట చొప్పున స్థలం ఇచ్చి వారిని ఆదుకోవాలనీ రమేష్ వర్మ కోరారు.

# గండేపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 110 మంది పేద విద్యార్థులకు టై బెల్టు బ్యాడ్జి లు అందజేత



ఏటూరునాగారం జులై 22 మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం మండల కేంద్రంలో గల కాపు వాడకు చెందిన ప్రైమరీ నార్త్ స్కూల్ పిల్లలకు గండపల్లి ఫౌండేషన్ . చైర్మన్ గండేపల్లి నర్సయ్య ఆధ్వర్యంలో మంగళవారం రోజున టైలు బెల్టు బ్యాడ్జీలు 110 మంది పిల్లలకు ఉచితంగా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏటూర్ నాగారం ఎంఈఓ.





కోయడ మల్లయ్య జెడ్ పి ఎస్ ఎస్ స్కూల్ హెడ్మాస్టర్ సాంబశివరావు , నార్త్ స్కూల్ హెడ్మాస్టర్ రాజా శేఖర్ , మరియు లొట్టపెట్టల రాజేష్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ కటుకూరి రాధిక,గండేపల్లి ఫౌండేషన్ సభ్యులు. గండేపల్లి వెంకటయ్య, గంప కిరణ్, లక్కీ సాగర్, గండేపల్లి నవీన్, గండేపల్లి చుక్కారావు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఏజెన్సీ ఆశ్రమ పాఠశాలల్లో వైద్య శిబిరాలు



కన్నాయిగూడెం, జులై 22(మేజర్ న్యూస్ సూర్య ): జిల్లా కలెక్టర్ మరియు ఐటీడీఏ పిఓ ఆదేశాల మేరకు మరియు తెలియజేసిన షెడ్యూల్ ప్రకారం, మంగళవారం రోజున కన్నాయిగూడెం మండల పరిధిలోని రెండు ఆశ్రమ పాఠశాలల్లో వైద్యాధికారి డాక్టర్ అభినవ్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు.ఆశ్రమం హై స్కూల్ కన్నాయిగూడెం,.ఏయూపీఎస్ తుపాకులగూడెం హాస్టల్స్ లో జ్వర పీడితులపై ఆరా తీసి జ్వరంతో బాధపడుతున్న విద్యార్థులకు ఆర్డీటీ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి,ఇతర చిన్న చిన్న జబ్బులకు చికిత్స అందించారు.విద్యార్థులు వంట చేసే ప్రాంతాలు మరియు హాస్టళ్లను కూడా పరిశీలించడం జరిగింది. మరియు వంట చేసే ప్రదేశాలలో సురక్షితమైన మరియు పరిశుభ్రత విధానాలను నిర్వహించాలని ఆదేశించి మరియు వ్యాధి కారకం ద్వారా సంక్రమించే వ్యాధి జాగ్రత్తలు మరియు భద్రతా చర్యల గురించి మరియు సరైన చేతులు కడుక్కోవడానికి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సుజాత, ఏహెచ్ఎస్ ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్, హెల్త్



అసిస్టెంట్ లక్ష్మణ్, ఎంసీహెచ్ స్టాఫ్ నర్సు మంజుల, ఏఎన్ఎంలు కవిత, సబిత, ఆశావర్కర్లు, ఇతర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# డిసిసిబి నూతన శాఖల ప్రవేశ ప్రాంగణాలను ప్రారంభించిన మంత్రి సీతక్క మరియు టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు

ఏటూరునాగారం. జులై 22.మేజర్ న్యూస్. సూర్య: ములుగు జిల్లా కేంద్రంలో మరియు ఏటూరునాగరం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ యొక్క నూతన శాఖల ప్రవేశ ప్రాంగణాలను ప్రారంభించిన రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు ధనసరి అనసూయ (సీతక్క) మరియు తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు,ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు వీలుగా ఇక్కడ నూతన భవనం లోకి రావడం సంతోషంగా ఉందని, డిసిసిబి ఏర్పడిన నుండి ఇప్పటివరకు బ్యాంకులను లాభాల బాటలో తీసుకెళ్తున్నామని,2024- 25 సంవత్సరానికి గాను ఉమ్మడి జిల్లా డిసిసిబి బ్యాంకులు 2వేల 296 కోట్ల రూపాయల పై చిలుకు లాభాలతో ముందుకు వెళ్తున్నామనీ,ములుగు మున్సిపాలిటీ మరియు ఏటూరునాగరం చుట్టుపక్కల ప్రాంతాల ఖాతాదారులకు మరియు రైతులకు వ్యవసాయ రుణాలు,కర్షక మిత్ర రుణాలు,బంగారు రుణాలు, విద్యా రుణాలు ఇస్తున్నామని రాబోయే రోజుల్లో బ్యాంక్ సేవలు మరింత ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటిడిఎ చిత్ర మిశ్రా (ఐఏఎస్), డిసిఓ సర్దార్ సింగ్,జిల్లా గ్రంధాలయ చైర్మన్ రవి చంద్ర, మార్కెట్ చైర్మన్ రేగ కళ్యాణి,సీఈఓ వజీర్ సుల్తాన్,బ్యాంక్ డైరెక్టర్లు మాడుగుల రమేష్, కాకరాల హరిప్రసాద్,దొంగల రమేష్, పోలేపాక శ్రీనివాస్, కొండా నరేందర్,పాక్స్ చైర్మన్లు అశోక్,రమేష్,సంపత్ ,సత్తిరెడ్డి, కుమారస్వామి, ఎల్లారెడ్డి, డిసిసిబి జీఎం ఉషా శ్రీ, డీజీఎం అశోక్, ఏజీఎం స్రవంతి బ్యాంకు సిబ్బంది, సొసైటీ సిబ్బంది,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.








# స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: మాజీ మంత్రి ఎర్రబెల్లి

రాయపర్తి జులై 22 మేజర్ న్యూస్ సూర్య : స్థానిక సంస్థల ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని మాజీ మంత్రి పాలకుర్తి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు మంగళవారం మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలతో గద్దెనెక్కిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు ఏ ఒక్క వాగ్దానాన్ని సక్రమంగా నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విసుకు చెందారన్నారు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు ముందు చూపు లేని కాంగ్రెస్ ప్రభుత్వం పై తెలంగాణ ప్రజలు తిరగబడే సమయం ఆసన్నమైందన్నారు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల ను దృష్టిలో పెట్టుకొని రైతు భరోసా నిధులను విడుదల చేసింది అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు ముఖ్యంగా రైతులు సాగునీటి సమస్యతో కొట్టుమిట్టాడుతున్నారు అన్నారు గతంలో ఈ నీళ్ల కోసం కదా నేను మహారాష్ట్రలోని బాబ్లీ ప్రాజెక్టును ఆపేందుకు వెళ్లి లాటి దెబ్బలు తిన్నాను అని గుర్తు చేశారు కొట్లాడు తెచ్చుకున్న తెలంగాణను గత ప్రభుత్వంలో కేసీఆర్ సారథ్యంలో రైతులకు సాగునీరు అందించి రైతులు సుఖసంతోషాలతో పాడిపంటలతో పచ్చని పంట పొలాలతో గ్రామాలు కళకళలాడాయి అన్నారు కానీ కల్లబొల్లి మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేక రైతులకు సరైన సాగునీరు అందించకుండా రైతుల పట్ల చిన్నచూపు చూస్తుందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల లో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలలో ఎండగట్టి బి ఆర్ ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల వలె కృషి చేయాలి అన్నారు పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు పాలకుర్తి నియోజకవర్గం లో రైతులకు సాగునీరు అందించే వరకు రైతుల పక్షాన పోరాడుతానని పాదయాత్ర చేస్తారని అన్నారు ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు మూణావత్ నరసింహ నాయక్ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరిపాటి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు నాయకులు కర్ర రవీందర్ రెడ్డి ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి భువనగిరి ఎల్లయ్య గాదె రవీందర్ రెడ్డి గారి నరసయ్య మాజీ కోఆప్షన్ ఎండి అష్రఫ్ గజవెల్లి ప్రసాద్ జాజు నాయక్ సంకినేని ఎల్ల స్వామి ఉబ్బని సింహాద్రి మండల శ్రీధర్ ఎండి అన్వర్ పాషా గుమ్మడి రాజు శ్రీను మొర్రి రాజేందర్ చెడిమిళ్ళ అశోక్ కత్తి సోమన్న తదితరులు పాల్గొన్నారు





# ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు వెంటనే వచ్చే విధంగా చూడాలి



### ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులను కలిసిన వైనం
### సాంకేతిక సమస్యలను పరిష్కరించాలి
### రెండు మూడు రోజుల్లో సమగ్ర సమీక్ష ఉంటుంది
### మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్, జులై 22,మేజర్ న్యూస్(సూర్య):ఇందిరమ్మ ఇళ్ల లబ్ది దారులకు బిల్లుల విషయంలో తలెత్తేసాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జనగామ జిల్లాస్టేషన్ ఘనపూర్ మండలం తానేదార్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను క్షేత్ర స్థాయిలో ఎమ్మెల్యే మంగళవారం పరిశీలించారు. నిర్మాణం జరుగుతున్న ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులను కలిసి మాట్లాడారు. బిల్లులు వస్తున్నాయా లేదా అని అడిగారు. కొంత మంది బిల్లులు రావడం లేదని తెలపగా వెంటనే అధికారులను వివరణ అడిగారు. అధికారులు బ్యాంక్ సమస్య వల్ల ఆలస్యం అవుతుందని, రెండు రోజుల్లో జమ అవుతాయాని తెలిపారు. మరికొందరికి సాంకేతిక సమస్యల వల్ల ఇబ్బంది ఏర్పడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో ఎలాంటి జాప్యం లేకుండా వెంట వెంటనే బిల్లులు వచ్చే విధంగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. రెండు మూడు రోజులలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల పై సమీక్షా సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

అధికారులు ఈ సమీక్షా సమావేశానికి పూర్తి స్థాయి సమాచారంతో గ్రామాల వారీగా ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను నోట్ చేసుకొని రావాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు, లబ్ధిదారులకు, సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,వైస్ ఛైర్మెన్ నూకల ఐలయ్య,జిల్లా సీనియర్ నాయకుడు చింత కుంట్ల నరేందర్ రెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న,మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,ఎంపీడీఓ విజయశ్రీ, హౌసింగ్ డిఈ చంద్ర శేఖర్,ఏఈ అఖిల,మార్కెట్ డైరెక్టర్ మాచర్ల కుమారస్వామి,నాయకులు ఇంద్రసేనారెడ్డి,దుంపల పద్మరెడ్డి,సురేష్ రెడ్డి,గాదె సుధాకర్, రాంచందర్ తడితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య జన్మదిన వేడుకలు

రాయపర్తి జులై 22 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ బి ఆర్ ఎస్ నాయకులు బోనగిరి ఎల్లయ్య జన్మదిన వేడుకలను మంగళవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం ఆవరణలో ఎల్లయ్య జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో కలిసి ఎల్లయ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు అనంతరం నాయకులతో కలిసి స్వీట్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మూణావత్ నరసింహా నాయక్ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరిపాటి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు నాయకులు సంకినేని ఎల్లస్వామి సింహాద్రి మండల శ్రీధర్ ఎండి అన్వర్ గుమ్మడి రాజు శీను మొర్రి రాజేందర్ చిడిమిళ్ళ అశోక్ కత్తి సోమన్న చెనబోయిన యాకయ్య ఎండి ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



## న్యాయవాది పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సునీల్, ఉపాధ్యక్షులుగా రమేష్ బాబు





వరంగల్ లీగల్: జూలై 22: మేజర్ న్యూస్ (సూర్య): న్యాయవాది పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జిల్లాకు చెందిన న్యాయవాది సెంసాని సునీల్, ఉపాధ్యక్షులుగా సీని యర్ న్యాయవాది,వరంగల్ న్యాయవాద సంఘం మాజీ అధ్యక్షులు మాతంగి రమేష్ బాబులు ఎన్నికయ్యారు. న్యా యవాది పరిషత్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు ఈనెల 19న హైదరాబాదులో నిర్వహిం చారు.ఈ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 28 జిల్లాల ప్రతినిధులు హాజరుకాగా 25-27 కాల పరిమితికి గాను న్యాయవాద పరిషత్ రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా ఎల్ ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సెంసాని సునీల్ ,కోశాధికారిగా మంగులాల్, ఉపాధ్యక్షులుగా మాతంగి రమేష్ బాబు, పి లక్ష్మి, విజయ్ కుమార్, పడాల ప్రవీణ్ ఎన్నిక కాగా, కార్యదర్శులుగా కే సుధాకర్ రెడ్డి, అభినవ్, రాగిణి, సుహాసిని, ఉదయ్ భగవత్ లు ఎన్నికగా, మిగతా పూర్తిస్థాయి కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. వీరంతా రెండేళ్ల పాటు తమ సేవలు అందించనున్నారు. ఎన్నికల నిర్వహకులుగా ఆల్ ఇండియా స్థాయి న్యాయవాది పరిషత్ అధికారులు ఏ బి పి ఏ ఆల్ ఇండియా అధ్యక్షులు శ్రీనివాసమూర్తి, ఉపాధ్యక్షులు రాజేంద్రన్ జోనల్ కార్యదర్శి, ఎల్ఎన్ హెగ్డే వ్యవహరించారు.జిల్లాకు చెందిన న్యాయవాదులు రాష్ట్రస్థాయి కార్యవర్గానికి ఎన్నిక పట్ల ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పలువురు న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ మినీ సింహ గర్జన విజయవంతం చేయాలి

### పిలుపునిచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులు



మల్హార్, జూలై 22 మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం దివ్యాంగుల పెన్షన్ రూ. 6 వేలు, ఆసరా పెన్షన్ రూ.4 వేలు, తీవ్ర వైకల్యం గల వారికి రూ. 15 వేలు ఇవ్వాలనే ప్రదాన డిమాండ్ తో ఈ నెల 25 న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో నిర్వహించే మినీ సింహ గర్జన సభను విజయవంతం చేసేందుకు వికలాంగులు, వృద్ధులు, వితంతు మహిళలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని నాచారం గ్రామాంలో మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ ఆధ్వర్యంలో మినీ సింహ గర్జన విజవంతం కై సన్నాహక ససమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ నాయకులు రుద్రారపు రామచంద్రం మాదిగ,దమ్ము చిన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా కో కన్వీనర్ అంబాల చంద్రమౌళి మాదిగ హజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాలం పూర్తవుతున్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో జాప్యం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీ ప్రకారం ఫించన్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షులు యాషనబోయిన సాంబయ్య యాదవ్, వికలాంగుల జిల్లా ప్రధాన కార్యదర్శి పంచక కుమార్ యాదవ్, మాదిగ యువసేన మండల అధ్యక్షులు బండ రఘు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాచారం కమిటీ అధ్యక్షులు ఇస్నపు అనిల్ మాదిగ, పోసాని శ్రీనివాసరావు, తాటికొండ మొగిలి, బేతు ఐలయ్య, రాపాల వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదల రేషన్ కార్డు కల సాకారమైంది

**పేద వర్గాల సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ**

**అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చేబాధ్యత మాదే**

**రేషన్ కార్డుదారులకు ఉచిత సన్న బియ్యం అందజేస్తున్నాము**

**మాజీ ఉప ముఖ్యమంత్రి,**

**స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



స్టేషన్ ఘనపూర్, జులై 22,మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రంలోని పేద ప్రజల, రైతుల, మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని మా గార్డెన్ లో స్టేషన్ ఘనపూర్ మండలం, మున్సిపాలిటీకి సంబందించిన నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణి చేసీ నూతన రేషన్ కార్డు లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల కొత్త రేషన్ కార్డు కల సాకారం అయిందని అన్నారు. గత ప్రభుత్వం 10ఏళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు. జనగామ జిల్లాలో 9వేల 700కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని, 14వేల 780 మంది కొత్త సభ్యుల చేర్పులు జరిగాయాని, అలాగే స్టేషన్ ఘనపూర్ మండలంలో 664,మున్సిపాలిటీలో 370 మొత్తం 1036 కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యయాని తెలిపారు. అలాగే 2644మంది పేరు చేర్పులు జరిగాయాని అన్నారు. ఇంకా కొత్త రేషన్ కార్డు రాని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మీ సేవా ద్వారా కానీ, తహసీల్దార్ కార్యాలయంలో కానీ దరఖాస్తు చేసుకుంటే అధికారులు మీ దరఖాస్తును పరిశీలించి కార్డు మంజూరు చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18నెలల కాలంలో మునుపేన్నడూ లేని విదంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని వెల్లడించారు. ప్రతి పక్షాలు వాళ్ళ రాజకీయ ఉనికి కోసమే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని కానీ ఇక్కడ జరిగే అభివృద్ధి మాత్రం వాళ్ళ కళ్ళకు కనిపించడం లేదని అన్నారు.కాంగ్రెస్ ప్రబిత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తుందని తెలిపారు.



మహిళకు ఫ్రీ బస్ సౌకర్యం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయల గ్యాస్ సబ్సిడీ, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని పేద వర్గాల ఆకలిని గుర్తించి వారికీ కడుపు నిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డు దారులకు 13వేల 500కోట్ల రూపాయల ఖర్చుతో 3కోట్ల 10లక్షల మందికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పేదలందరికి ఇల్లు ఇవ్వాలనే సంకల్పంతో ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 4లక్షల 50వేల ఇళ్ల నిర్మాణానికి 22వేల 500కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కొనియాడారు. అందులో భాగంగానే నియోజకవర్గానికి 3500 ఇల్లు వచ్చాయని, ఈ రోజు ఏ గ్రామానికి వెళ్లిన పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కనిపిస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా వస్తాయని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ఎవరూ కూడా పథకాల అమలులో ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులతో పాటు కేవలం 9రోజులలోనే 64లక్షల మంది రైతుల ఖాతాలలో 9వేల కోట్ల రూపాయలను రైతు భరోసా పథకం ద్వారా జమ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. 25లక్షల మందిరైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ, సన్నాలకు 500రూపాయల బోనస్ అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని వివరించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సుమారు 1000కోట్ల రూపాయలతో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో డిఎస్ వెంకన్న, తహసిల్దార్ వెంకటేశ్వర్లు,డీటీ సంద్యారాణి,సివిల్ సప్లై డీటీ శ్రీనివాస్, మార్కెట్ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, ఆర్ఐలు శ్రీకాంత్,సతీష్,రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేటి వికలాంగుల సదస్సును విజయవంతం చేయాలి

**ఎంఆర్పిఎస్, ఎంఎస్పి, వి హెచ్ పి ఎస్ పిలుపు**

**ముఖ్య అతిథిగా హాజరు కానున్న మంద కృష్ణ మాదిగ**

ములుగు టౌన్, జులై 22, (మేజర్ న్యూస్) : వికలాంగుల సంక్షేమం, వితంతువులు, వృద్ధుల సమస్యలు పరిష్కరించాలని, పెన్షన్ పెంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ములుగు జిల్లా కేంద్రంలో తలపెట్టిన సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని ఎం ఎస్ పి ములుగు జిల్లా అధ్యక్షులు మడి పెల్లి శ్యామ్ బాబు మాదిగ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ములుగు డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో సదస్సు నిర్వహణ ఏర్పాట్లను నాయకులు మంచోజ్ చంద్రమౌళి, చాతాళ్ల రమేష్ , తడుగుల విజయ్, అబ్బూరి వినోద్ రెడ్డి, ముంజాల భిక్షపతి లతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో లో వికలాంగులకు 6వేల పెన్షన్, అలాగే చేయూత పెన్షన్ దారులకు 4వేలు పెన్షన్ పెంచి ఇస్తా నని చెప్పిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు అనేక హామీ లు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వికలాంగులను మోసం చేసిందన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేకుంటే ఆగస్టు 13న విక లాంగులను పెద్ద మొత్తంలో సమీకరించి రాష్ట్ర రాజధానిలో సభ నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు కోడా రి



సాంబయ్య, ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు మరాఠీ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రంథాలయం చైర్మన్ కు సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

మహాదేవపూర్ జులై 22 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ఎన్నికైన కోట రాజబాబును మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు బెల్లంపల్లి సురేష్ మాదిగ మాట్లాడుతూ మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, బీసీ నాయకుడు జిల్లా స్థాయిలో గుర్తింపు తెచ్చుకొన్న కోట రాజబాబు జిల్లా గ్రంథాలయం చైర్మన్ గా బాధ్యతలు చేపట్టడం అభినందనీయమని, జిల్లా స్థాయితో పాటు రాష్ట్రస్థాయిలో మరెన్నో పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు చింతకుంట్ల సదానందం , ప్రధాన కార్యదర్శి లింగాల సుశాంత్, చింతకుంట్ల రాము, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు రేషన్ కార్డు ఎంతో కీలకం



**అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు మంజూరు**

**రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది**

**ప్రతి పథకం మహిళల పేరు నే అందిస్తున్నాం**

**వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థిక అభివృద్ధి**

**ఇందిరమ్మ ఇండ్లు అర్హులందరికీ మంజూరు చేస్తాం**

**రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



తాడ్వాయి/ఏటూరు నాగారం/కన్నాయిగూడెం/మంగపేట, జూలై 22మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలోని ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు అందించాలన్న ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, రేషన్ కార్డు పేద కుటుంబాలకు ఎంతో కీలకమని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.మంగళవారం ప్రజా పాలన ప్రగతి పథంలో భాగంగా ఎస్ఎస్ తాడ్వాయి, ఏటూర్ నాగారం, కన్నాయి గూడెం, మంగపేట మండల కేంద్రాల్లో జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి మంత్రి సీతక్క నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ తాడ్వాయి మండలంలో 6 వందల నూతన రేషన్ కార్డులను అందించడమే కాకుండా మరో పదకొండు వందల కార్డులను మార్పిడి చేసి పంపిణీ సిద్ధంగా ఉంచామని తెలిపారు. 2013 సంవత్సరంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రతి ఒక్కరికి కడుపునిండా తిండి పెట్టాలనే ఉద్దేశంతో ఆహార భద్రత చట్టం తీసుకురావడం జరిగిందని,గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వల్ల నిరుపేదలు కడుపునిండా తిండి తినలేక పోవడానికి గ్రహించి నేటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారని అన్నారు. మన రాష్ట్రంలో పండించిన సన్న వడ్లకు 5 వందల రూపాయల బోనస్ ఇవ్వడమే కాకుండా ఇక్కడ పండించిన సన్నబియ్యాన్ని ధనవంతుడు తింటున్న విధంగానే పేదలు తినాలన్న ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని వివరించారు. ఇందిరమ్మ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని పథకాలను మహిళల పేరున్నే అందిస్తున్నామని, వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎంతగానో అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. గతంలో ప్రైవేటు రంగాలలో రుణాలు పొందిన మహిళలు వడ్డీల పై వడ్డీలు కట్టి ఆర్థికంగా నష్టపోయారని, అలాంటి ఇబ్బందులు కలగకుండా ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మహిళలకు రుణాలు ఇవ్వడానికి ముందస్తు చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానీ నిరుపేదల ఆందోళన చెందవద్దని, దశలవారీగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వలంబం కోసం ఇప్పటికే ఆర్టీసీ బస్సులను అందజేయడంతో పాటు లోన్ బీమా పథకం, ప్రమాద బీమా పథకం ఏర్పాట్లు,కొత్త సంఘాల ప్రారంభం, స్త్రీ నిధి రుణాలు అందజేయడం,మైక్రో ఎంటర్ప్రైజెస్, పాడి గేదెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, పౌల్ట్రీ మదర్ యూనిట్, సంచార చేపల విక్రయ కేంద్రం, వ్యవసాయ అనుబంధ జీవనోపాధి కల్పన కోసం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లో ఏర్పాటు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు తదితర కార్యక్రమాలను మహిళా సంఘాల చే నిర్వహించడం జరుగుతుందని వివరించారు. గతంలో ఎన్నడు లేని విధంగా మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చత తో ఉందని మంత్రి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు. బ్యాంకులు నేడు మహిళా సంఘాలకు క్యూ కట్టి రుణాలు అందిస్తున్నారని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నామని అన్నారు. మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని అన్నారు.60 సంవత్సరాల నిండిన వారిని కూడా మహిళా సంఘాలలో చేర్చాలని, 15 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ సంఘంలో ఉండేలా చూడాలని అన్నారు. మహిళా సంఘం సామాజిక భరోసాగా పని చేయాలని అన్నారు.మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ కుటుంబం ఎదగడానికి దోరపడుతుందని ప్రతి మహిళ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేనీ, డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి, డి సి ఓ సర్దార్ సింగ్, డిప్యూటీ తాహసిల్దార్ సురేష్ బాబు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్,ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లచ్చు పటేల్, పిఏసిఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, మాజీ చైర్మన్ పాక సాంబయ్య మాజీ సర్పంచ్,మండల ప్రత్యేక అధికారులు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# కాట్రపల్లి మాజీ సర్పంచ్ కందుకూరు బిక్షపతి ఆకస్మిక మృతి

**బిక్షపతి కుటుంబానికి సంతాపం తెలిపిన పలువురు నాయకులు**

రాయపర్తి జులై 22 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కందుకూరి బిక్షపతి మంగళవారం ఆకస్మికంగా మృతి చెందారు విషయం తెలుసుకున్న పలువురు నాయకులు బిక్షపతి ఇంటికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు బిక్షపతి గ్రామానికి సర్పంచ్ గా ఉండి గ్రామ అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు తన వంతు కృషి చేశారని వారు గుర్తు చేశారు ఆయన మృతి వారి కుటుంబానికి తీరనిలోటు అని అన్నారు.

కాట్రపల్లి గ్రామం ఒక గొప్ప నాయకుల్ని కోల్పోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు ఆయనను పరామర్శించిన వారిలో తాజా మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య గిరుక సురేష్ ఎండి అన్వర్ గుమ్మడి రాజు శీను డాక్టర్ శ్రీను మొర్రి రాజేందర్ చెడిమిళ్ళ అశోక్ కత్తి సోమన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# సిపిఎం పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి



### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి

గోవిందరావుపేట, జులై 22 (మేజర్ న్యూస్ సూర్య) : ఈనెల 24న జరుగు సిపిఎం పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. గోవిందరావుపేట మండలం పసరలో మంగళవారం జరిగిన సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో తుమ్మల వెంకటరెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాట్లాడుతూ జులై 24న గోవిందరావుపేటలో స్వాతంత్ర సమరయోధుడు సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు వీరపనేని రామదాసు ఐదో వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ ములుగు జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుంది. ఈ సమావేశానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ హాజరవుతున్నారు. ఈ సమావేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల కు వ్యతిరేకంగా భవిష్యత్తులో నిర్వహించే పోరాటాలకు దిశా నిర్దేశించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో భవిష్యత్తులో నిర్వహించే పోరాటాలు ప్రధానంగా గోదావరి జిల్లాలో ములుగు జిల్లా రైతాంగానికి, లక్నవరం చెరువుకు అందించాలని ఈ సంవత్సరం కూడా గోదావరిలో ప్రతిరోజు లక్ష క్యూ చెక్కుల నీరు వృధాగా పోతుందని ములుగు జిల్లాలో దేవదూల ప్రాజెక్టు, ఉన్న సమ్మక్క సారక్క బ్యారేజ్ ఉన్న ములుగు జిల్లా రైతులకు నీరు అందడం లేదని పేర్కొన్నారు. జిల్లాలో పోడు భూముల సమస్య తీవ్రంగా ఉన్నదని, ఫారెస్ట్ అధికారులు దాడులు పెరిగాయని పేర్కొన్నారు. పోడు భూముల సమస్యను వెంటనే పరిష్కరించాలని జిల్లాలో ఉన్న ప్రజా సమస్యలు చర్చించడం జరుగుతుందని ఈ సమావేశానికి జిల్లాలోని సిపిఎం పార్టీ శ్రేణులు ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పొదిల్ల చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆదిరెడ్డి, గొంది రాజేష్, సోమ మల్లారెడ్డి మండల కమిటీ సభ్యులు అల్లం అశోక్ , పల్లపురాజు, గరుగు ఐలయ్య పాల్గొన్నారు

## 25న జరిగే ఎమ్మార్పీఎస్ సభను

# విజయవంతం చేయండి



### వికలాంగులు ,వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

### ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ వెంకటేశ్వర్లు

మహాదేవపూర్ జులై 22 మేజర్ న్యూస్ సూర్య; ఈనెల 25న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగే మందకృష్ణ మాదిగ ఏర్పాటు చేయనున్న వికలాంగుల సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి దమ్ము వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం మహాదేవపూర్ మండల కేంద్రంలో గల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వికలాంగుల హక్కుల కోసం మందకృష్ణ మాదిగ నిర్వహించే సభకు అధిక సంఖ్యలో రావాలని కోరారు. వికలాంగులకు 6000 ,వృద్ధులకు 4000 రూపాయలు పెన్షన్ పెంచాలని చేస్తున్న పోరాటానికి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో తెలిపిన ప్రకారం వికలాంగులకు న్యాయం చేయడం లేదని ఆగస్టు 13 లోపు వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని లేకపోతే రాష్ట్ర రాజధాని హైదరాబాదులో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రామచంద్రం ,కో ఇన్చార్జ్ అంబాల చంద్రమౌళి, వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు వీరగంటి సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన కొమరమ్మ ,టౌన్ ప్రెసిడెంట్ మీర్జా ముస్తాక్ బేగ్ , కలికోట మహేష్ , టౌన్ ప్రెసిడెంట్ చింతకుంట సదానందం,సీనియర్ నాయకులు తూటిచెర్ల దుర్గయ్య,పత్తి మల్లేష్ ,ఆయిళ్ల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల పై ఎమ్మెల్యే దురుసు వ్యాఖ్యలు అవమానకరం

### గండ్ర మాటలు అహంకారానికి ప్రతిబింబం

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు నిశిధర్ రెడ్డి ఘాటు విమర్శలు



రేగొండ, జూలై 22, మేజర్ న్యూస్ (సూర్య) : జర్నలిస్టుల పట్ల దురుసుగా వ్యాఖ్యానించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వ్యాఖ్యలు అవమానకరమని, తక్షణమే వారికి క్షమాపణ చెప్పాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. రేగొండ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీతభత్యాలూ లేని త్యాగబృందమే జర్నలిస్టులని, వారు ఎండా వానా అన్నీ తట్టుకొని, నిస్వార్థంగా ప్రజల గొంతుకగా నిలుస్తున్నారన్నారు. అలాంటి జర్నలిస్టులపై అహంకారంతో మాట్లాడటం ప్రజాస్వామ్యా న్ని తక్కువ చేస్తూ తన పదవిని కించపరిచినట్టేనని నిశిధర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. మీడియా లేకపోతే ప్రజలకు సమాచారం ఎలా చేరుతుంది? అధికారంలోకి రావడానికీ, ప్రచారం చేసుకునేందుకు జర్నలిస్టులే వేదిక ఇచ్చారని గుర్తుచేశా రు. గండ్ర వ్యాఖ్యలు రాజకీయ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని చెప్పారు. నియోజకవర్గంలో ఇప్పటికే ఎమ్మెల్యేపై వ్యతిరేకత ఉన్నదని, ఇది ప్రజల దృష్టిలో మరింత బలపడుతోందని వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా నాయకులు దాసరి తిరుపతి రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు శివ కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి దయ్యాల కిరణ్, తూర్పటి మల్లేష్, చల్ల విక్రమ్, అంబటి రాజకుమార్, తూముల రమేష్, వాకిటి ముత్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్టు ఫ్యాకల్టీకి దరఖాస్తుల ఆహ్వానం

వర్ధన్నపేట జూలై 22 (మేజర్ న్యూస్ సూర్య): కళాశాల విద్యాశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు 2025-26 వ సంవత్సరానికి వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టు విభాగంలో అతి అధ్యాపక నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ జి. పోషయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబధిత సబ్జెక్టులో పిజిలో 55 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం క్కలు కనీస అర్హత అన్నారు. పిహెచ్ఎ, నెట్, సెట్ గల అభ్యరులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. ఇవి లేని పక్షాన కనీస అర్హత కలిగిన అభ్యర్థుల ప్రతిభ, అనుభవం ఆధారంగా ఎంపిక జరుగుతుందన్నాడా బయోమేట్రిక్, పని గంటల ఆధారంగా గౌరవ వేతనం ఇవ్వబడుతుందన్నారు. వారి పని తీరు నచ్చకపోయినా క్రమశిక్షణ రాహిత్యంగా ప్రవర్తించినా, వారి స్థానంలో రెగ్యులర్ కాంట్రాక్టు, లెక్చరర్లు వచ్చినా ఎటు టి సమాచారం లేకుండానే తొలగించబడుతారని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 24-07-2025 సాయంత్రం నాలుగు గంటలలోపు దరఖాస్తులు వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందజేయాలని ప్రిన్సిపల్ షయ్య తెలిపారు. ఎటు టి సమాచారం లేకుండానే తొలగించబడుతారని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 24-07-2025 సాయంత్రం నాలుగు గంటలలోపు దరఖాస్తులు వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందజేయాలని ప్రిన్సిపల్ పోషయ్య తెలిపారు.